

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 3 | ఆగస్టు | 2025 | పేజీలు : 16




# రైతులకు సౌకర్యాలు, గౌరవం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

తాడిచర్ల లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

తాడిచర్ల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా మంత్రి దుద్దిళ్ళ

మల్హర్, ఆగస్టు 02 మేజర్ న్యూస్ సూర్య...

రైతులకు సౌకర్యాలు, గౌరవం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతుల సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఇందులో భాగంగానే రూ 50 లక్షల వ్యయంతో తాడిచర్ల సహకార సంఘ కార్యాలయం, గోదాం భవనం, రూ 25 లక్షలతో నిర్మించిన గ్రంధాలయ భవనం, రూ 7.80 లక్షలతో ఆర్అండ్ బి రోడ్డు నుండి రైతు వేదిక వరకు నిర్మించిన సిసి రోడ్డుకు రూ 3.5 లక్షలతో సహకార భవనం వద్ద మిగతా 2లో..

# వృత్తిలో నైపుణ్యం సాధించినప్పుడే ప్రజలకు న్యాయం అందించగలం

డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్




సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 02 ,మేజర్ న్యూస్ : పోలీసు అధికారులు వృత్తిలో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించినప్పుడే ప్రజలకు సరైన న్యాయం అందించగలుగుతారని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మిగతా 2లో..



కాళేశ్వరంలో..

## శ్రావణ సందడి



5 లో

## సత్వర న్యాయం లో భాగంగా కేసులను త్వరగా పరిష్కరించేందుకు న్యాయవాదులు సహకరించాలి

హైకోర్టు న్యాయమూర్తి, జనగామ పోర్ట్ పోలియో న్యాయమూర్తి జూకంటి అనిల్ కుమార్



2 లో



మాడినఅన్నం...!గొడ్డుకారం..!

## ఇదేనా పిల్లలకు ఇచ్చే ఆహారం

మీ బిడ్డలకు ఇలాగే పెడతారా

మీకు అసలు మానవత్వం ఉందా..!

రాష్ట్రప్రభుత్వానికి అసలు మతి ఉందా

మాజీ మంత్రి సత్యవతిరాథోడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు2,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ సందర్శించి సిబ్బంది పై మండిపడ్డారు. విద్యార్థినుల సమస్యలను అడిగి మిగతా 7లో..




సూర్య





## సత్వర న్యాయం లో భాగంగా కేసులను త్వరగా పరిష్కరించేందుకు న్యాయవాదులు సహకరించాలి

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 02, మేజర్ న్యూస్ సూర్య: సత్వర న్యాయంలో భాగంగా కేసులను త్వరగా పరిష్కరించేందుకు గాను న్యాయవాదులు సహకరించాలని హైకోర్టు జడ్జి, జనగామ పోర్ట్ పోలియో జడ్జి జూకంటి అనిల్ కుమార్ అన్నారు. శనివారం జనగామ జిల్లా కోర్టు ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్, జిరాక్స్ సెంటర్ ను ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూవృత్తి పరంగా ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొనే క్రమంలో కలిగే ఒత్తిడిని కోర్టు ఆవరణలో వదిలి పెట్టి ఇంటికి ప్రశాంతమైన మనసుతో వెళ్లాలని న్యాయవాదులకు సూచించారు. బార్ -బెంచ్ సమన్వయంతో పనిచేసి కేసులను స్పీడి డిస్పోజల్ చేయడంలో సహకరించాలని కోరారు. జిల్లా కేంద్రంలోని చంపక్ హిల్స్లో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న కోర్టు నిర్మాణ పనులకు పరిపాలన అనుమతులు త్వరలోనే రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం లో జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ప్రతిమ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,సీనియర్ సివిల్ జడ్జిలు విక్రమ్, సుచరిత, జూనియర్ సివిల్ జడ్జి శశి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దండబోయిన హరి ప్రసాద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు ప్రసాద రావు, జాన్ రెడ్డి,శ్రీరాం శ్రీనివాస్, పానుగంటి శ్రీనివాస్, డిఫెన్స్ న్యాయవాది మంచాల రవీందర్ కోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సౌకర్యాలు,గౌరవం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

నిర్మించిన ఆర్చి గేట్ కు నిధులు మంజూరు చేసి ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే 12 లక్షలతో తహసీల్దార్ కార్యాలయం కు ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తాడిచర్ల గ్రామం ప్రదాన కేంద్రంగా ఉందని అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. తాడిచర్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు లబించని వారి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున రేషన్ కార్డుల పంపిణీకి సిద్దమైనట్లు తెలిపారు. 9 రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు బరోసా ద్వారా అందించామని ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం చేపట్టామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య,



సహకార అధికారి వాల్యా నాయక్, వ్యవసాయ అధికారి బాబూరావు, మహాదేవపూర్ ఏడీఏ శ్రీవ్యాల్, తహసీల్దార్ కె రవి కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంజీ ఎన్ఆర్ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్,మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, పిఎసిఎస్ డైరెక్టర్లు, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# వృత్తి లో నైపుణ్యం సాధించిప్పుడే ప్రజల కు న్యాయం అందించగలం

మొదటి పేజీ తరువాయి..

పిటిసి మామూనూర్ వేదికగా గత మూడు రోజులుగా జరుగుతున్న రెండవ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ శనివారం రాత్రి ఘనంగా ముగిసింది. ముగింపు వేడుకలకు రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిటిసి కి చేరుకున్న అతిథులకు పోలీస్ కమిషనర్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథిల చేతుల మీదుగా వివిధ విభాగాలలో ఛాంపియన్ షిప్ సాధించిన పోలీస్ విభాగాలకు ట్రోఫీలను ప్రధానం చేశారు. ఈ పోటీల్లో అత్యధిక మెడల్స్ సాధించిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ డీజీపీ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ పోటీలలో విజయం సాధించిన పోలీస్ సిబ్బందికి అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో రాబోవు జాతీయ పోలీస్ డ్యూటీ మీటిలో మరిన్ని పతకాలు సాధించాలని, ఈ డ్యూటీ మీట్ ద్వారా పోలీసులు తమ వృత్తిలో మరిన్ని మేలుకువలు, నైపుణ్యం పొందగలుగుతారని తద్వారా మరింత మెరుగైన పోలీసింగ్ ను అందించ గలుగుతారన్నారు .అలాగే దర్యాప్తు నిర్వహించడంలో ఈ డ్యూటీ మీట్లు పోలీస్ అధికారులకు మరింత దోహద పడుతాయని తెలిపారు. జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ రెండవసారి





వరంగల్ లో రాష్ట్రస్థాయి డ్యూటీ ముగింపు కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. తాను ఎస్పీగా ఉన్న సమయంలో నిర్వహించిన డ్యూటీ మీట్ గుర్తుకు వస్తున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే జైళ్ళ విభాగంలో కూడా రాష్ట్రస్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, బాణాసంచా షో అందరిని అలరించాయి. కార్యక్రమంలో మల్టీ జోన్ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, సిఐడి డీఐజీ నారాయణ నాయక్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు, డా. సత్య శారద, స్నేహ శబరీష్ భూపాల్ పల్లి మహబూబాబాద్ జిల్లా ఎస్పీలు కిరణ్ ఖర్గే, సుధీర్ కేకన్, పిటిసి ప్రిన్సిపాల్ ఎస్పీ పూజ,ఎన్పిడిసిఎల్ సి. యండి వరుణ్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ చాహత్ బజాజ్ తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.









# సంపూర్ణత అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవం





## కన్నాయిగూడెం బ్లాక్‌లో కీలక సూచికల సంతృప్తత కోసం అద్భుతమైన కృషికి జిల్లా కలెక్టర్ కు పురస్కారం

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 2 (మేజర్ న్యూస్): సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలులో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన జిల్లా కలెక్టర్లను సత్కరించేందుకు శనివారం హైదరాబాద్లోని రాజ్భవన్లో రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అత్యుత్తమ పనితీరు కనబరిచిన జిల్లాల కలెక్టర్లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కన్నాయిగూడెం బ్లాక్లో కీలక పనితీరు సూచికల సంతృప్తతను సాధించడంలో విశేష కృషి చేసినం దుకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు అవార్డు లభించింది.



## కళాశాల లో అదనపు తరగతి గదుల మంజూరుకై మంత్రి కి వినతి

మల్హార్, ఆగస్టు 02 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రమైన తాడిచర్లలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటనలో భాగంగా తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల మంజూరు కొరకు కళాశాల ప్రిన్సిపల్ విజయ దేవి, అధ్యాపకులు మంత్రి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటి, శాసన సభవ్యవహారల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ అదనపు తరగతి గదుల ఏర్పాటుకు హామీ ఇచ్చినందుకు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



మల్హార్,ఆగష్టు 02 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఆకుల ఓదెలు కుటుంబాన్ని శనివారం రోజున తెలంగాణా రాష్ట్ర ఐటీ, శాసన సభ వ్యవహారల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరమార్షించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలిపారు. మృతుని చిత్ర పటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట పిఎసిస్ చైర్మన్ ఇప్ప మొండయ్య,మాజీ వార్డు సభ్యులు కుంట సదానందం, మేనం సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లి పాలు శ్రేష్టమైనవి



స్టేషన్ ఘనపూర్,ఆగష్టు 02,మేజర్ న్యూస్(సూర్య): నెలల పసిపాప నుంచి ఏడాది వయస్సు ఉన్న పిల్లలకు తల్లి పాలు శ్రేష్టమైనవని మెడికల్ ఆఫీసర్ హస్న తపస్సు తెలిపారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ పట్టణం శివునిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-4 లో శనివారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యాక్రమంలో స్టేషన్ ఘనపూర్ పీ హెచ్ సీ మెడికల్ ఆఫీ సర్ హస్న తపస్సు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అప్పడే జన్మించిన శిశువులకు తప్పనిసరిగా ముర్రు పాలు తాగించాలని సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ సునంద,ఏ ఎన్ ఎం లు స్వప్న,సుమలత,అంగన్వాడీ టీచర్ అనురాధ ,తల్లులు,గర్భిణీలు,పిల్లలు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం

# కపట నాటకం ఆడుతోంది

### - స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఎన్నికల ను ఆపుతుంది

### - బిజెపి జిల్లా కార్యదర్శి జడ సతీష్



వర్ధన్నపేట ఆగస్టు 2 మేజర్ న్యూస్ సూర్య: బీసీ రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో కాంగ్రెస్ పార్టీకి , రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనీ శనివారం ఒక ప్రకటనలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి జడ సతీష్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్, ఉత్తర్వుల పేర్లతో కాలయాపన చేస్తుంది తప్ప రిజర్వేషన్లను అమలు చేసే చిత్తశుద్ధి లేక బీసీలను మోసం చేస్తుందని సతీష్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ కి పంపేటప్పుడు ఆ బిల్లు ఆమోదం పొందదని తెలిసి కూడా న్యాయపరమైన ఇబ్బందులు ఉన్నాయని తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వంపై నిందలు మోపడం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని బదనానం చేసి బీసీ రిజర్వేషన్ల అమలను ఆలస్యం చేయడం కోసం, స్థానిక సంస్థల ఎన్నికలను మరింత ఆలస్యం చేసి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తగ్గించుకోవడం కోసం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. బీసీలను అధికారంలో కూర్చోబెట్టడానికి కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదని బీసీలకు అధికారం ఇచ్చే ఆలోచన కాంగ్రెస్ పార్టీ ఉంటే బీసీని ముఖ్యమంత్రి చేయాలని , రాష్ట్ర మంత్రివర్గంలో పదిమంది బిసి మంత్రులను తీసుకోవాలని కానీ అటువంటి పని చేపట్టని కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లపై కపట నాటకం ఆడుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో, ప్రభుత్వ పదవుల్లో 42 శాతం కేటాయించి చిత్తశుద్ధి చాటుకోవాలని కాంగ్రెస్ పార్టీని జడ సతీష్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు నమ్మే పరిస్థితిలో బీసీలు లేరని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీలో ధర్నా చేస్తాం రాష్ట్రపతిని కలుస్తాం అనే మాటలు మానుకొని బీసీలకు న్యాయపరమైన రిజర్వేషన్లు కల్పించే పనిపై దృష్టి పెట్టి పనిచేయాలని డిమాండ్ చేశారు.

# మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలి

### వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### తాడిచర్ల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



మల్హార్, ఆగస్టు 02 మేజర్ న్యూస్ సూర్య : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి అందిస్తున్న వైద్యం, మందుల లభ్యత, సిబ్బంది హాజరు, వైద్య సేవల గురించి ప్రజల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, శానిటేషన్ పరిస్థితులు, రికార్డుల నిర్వహణ, ఓపి రిజిస్టర్ తదితర అంశాలను సమీక్షించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది సమయానికి హాజరవుతున్నారా? రోగులకు తగిన వైద్యం అందించబడుతుందా అనే అంశాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలు తొలగించి మొక్కలు నాటాలని ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, వైద్యాధికారి వినయ్ భాస్కర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ హరిత ట్రిబ్యునల్ సూచనలు అమలు చేయండి




### వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

వరంగల్, ఆగస్టు 02 మేజర్ న్యూస్ సూర్య: జాతీయ హరిత ట్రిబ్యునల్ సూచనలు అమలు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి మునిసిపల్, కాలుష్య నియంత్రణ మండలి, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ హరిత గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) నిబంధనల ప్రకారం కోట చెరువును శుభ్రం చేయించాలని, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ఎన్జీటీ ఆదేశించిన విధంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ , బయో హజార్డ్ మేనేజ్మెంట్ లను ప్రాసెసింగ్ చేసి డాక్యుమెంట్ తయారు చేసి అందజేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న లెగసీ వ్యర్థాలను టెండర్ ప్రాసెసింగ్ చేయాలని తెలిపారు. ఎన్ జీ టి విధి విధానల ప్రకారం 17 ఏకరాల ల్యాండ్ ను రాంపూర్ డంప్ యార్డ్ లో నిర్వహించడం తో పాటు బయో మైనింగ్ పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ల్యాండ్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, నియంత్రించడానికి ఎన్ఫోర్స్మెంట్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని బల్దియా కమిషనర్ తెలిపారు. హరిత గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) నిబంధనలను అమలు చేయాలని, పర్యావరణ పరిరక్షణ కోసం త్వరలో జరిగే వినాయక పండుగ సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్టించాలని, అందుకోసం కాలుష్య నియంత్రణ మండలి, పురపాలికలు, కార్పొరేషన్ తరపు నుండి ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను అందజేయాలని తెలిపారు. నగరంలోని కాలనీ కమిటీలతో సమావేశాలు ఏర్పాటు చేసి కాలుష్యాన్ని అరికట్టడానికి మట్టి వినాయక విగ్రహాలను పూజించెల అవగాహన కలిగించాలని అన్నారు. పాఠశాల విద్యార్థులకు మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేసేలా శిక్షణ అందజేసి వాటిని కొనుగోలు చేసేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం లో డిఆర్ఓ విజయలక్ష్మి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, బల్దియా సిఎంహెచ్ఓ డా రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ఈ మహేందర్ , ఏంహెచ్ఓ డా.రాజేష్. నర్సంపేట, వర్ధన్నపేట మునిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలను, భావాలను పంచుకునే ఓ జ్ఞానపథం

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 02 మేజర్ న్యూస్ సూర్య: పుస్తకాలను భావాలను పంచుకునే జ్ఞాపదమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జన్మదినం సందర్బంగా ఓ విశిష్ట కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభిం చారుపుస్తకాంజలి పేరుతో ప్రభుత్వ పాఠశాలల గ్రంథాలయాలను పుస్తకాలతో నింపి కళకళలాడే పరిసరాలుగా మార్చే దిశగా కలెక్టర్ అడుగు వేసారు. ఇందులో భాగంగా ఎంపీయుపిఎస్ యశ్వంతపూర్ పాఠశాలలో పుస్తకాలను బహుకరించి, విద్యార్థులకు పఠనపు అలవాటును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా శుభారంభం చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లైబ్రరీ పుస్తకాలను ఆసక్తిగా చదివేలా ప్రోత్సాహించాలన్నారు. పుట్టిన రోజులు, వివాహాలు, పదోన్నతులు వంటి శుభ సందర్భాలను పాఠశాలలకీ, పిల్లల అభ్యున్నతికీ అంకితం చేస్తూ పుస్తకాల దానం చేయాలని పిలుపునిచ్చారు. కొన్ని సందర్భాల్లో పాఠశాల లైబ్రరీ కోసం ఖర్చు చేసి పుస్తకాలు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండకపోవచ్చని, ఎందుకంటే చాలామంది ఇంట్లో ఇప్పటికే చదివి ఓ మూలన ఉంచిన పుస్తకాలు ఉంటాయని వాటిని మళ్లీ చదివే అవకాశం





లేకపోతే అలాంటి పుస్తకాలను పాఠశాల లైబ్రరీకి అందించగలిగితే, అవి చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా మారుతాయని కలెక్టర్ సూచించారు.అంతేకాక, లైబ్రరీలు పిల్లలకు బోరుగా కాకుండా, ఆసక్తి రేకెత్తించే స్థలాలుగా మారాలన్నారు. ఈ దిశగా, అక్కడ రంగుల చిత్రాలతో నిండిన కథల పుస్తకాలు, ఇంగ్లీష్ శబ్ద సంపద షీట్స్, నైతిక విలువలతో కూడిన నీతి కథలు, కామిక్స్, పదకోశాలు (డిక్షనరీలు), అందరు అంగీకరించే శాస్త్రీయ భావనలతో మూఢనమ్మకాలను తొలిగించే విజ్ఞాన శాస్త్ర పుస్తకాలు ఉంటే పిల్లలు మరింత ఆసక్తితో చదవగలరని తెలిపారు. ఇలాంటి లైబ్రరీలు విద్యార్థుల్లో పఠనాభిరుచి పెంపొందించే ప్రక్రియకు మెరుగైన ఆరంభం అవుతాయని తెలిపారు. పుస్తకం ఒక్కటీ చదివినా మార్పు మొదలవుతుందన్నారు. ఒక పాఠశాల గోడల్ని దాటి, జీవితాన్ని మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని పేర్కొన్నారు. పుస్తకాంజలి కేవలం పుస్తకాలను బహుకరించడమే కాక, చదువు పట్ల నిబద్ధత, భావితరాలకు జ్ఞానం బహుమతిగా అందించాలన్న ఉన్నత సంకల్పానికి ప్రతిరూపం కానున్నదన్నారు. కార్యక్రమం లో ఏ ఎం ఓ శ్రీనివాస్, గౌసియా బేగం, హెడ్ మాస్టర్ దివాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో వరికోలు రైతు వేదిక

### కరెంటు సరఫరా కాకపోవడంతో రైతు వేదికలో ఇబ్బందులు పడుతున్న అధికారులు రైతులు

### అధికారులు పట్టించుకోకపోవడంతో చెత్త చెదారంతో నిండిపోయిన పరిసరాలు



నడి కూడ ఆగస్టు 2 మేజర్ న్యూస్ సూర్య : పరకాల నియోజకవర్గం లోని ఆదర్శ గ్రామంగా పిలువబడుతున్న నడి కూడ మండలంలోని వరి కోల్ గ్రామంలోని రైతు వేదిక సమస్యల వలయంలో ఉంది. వరి కోలు రైతు వేదికకు నిరంతరము వ్యవసాయ అధికారులు రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం వివిధ సమస్యలపై వచ్చిన రైతులను రైతు వేదికలో వినతి పత్రాలు స్వీకరించడం ఇతర సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది. రైతు వేదికకు వివిధ సమస్యలపై వచ్చిన రైతులు వ్యవసాయ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా లేకపోవడం ఫ్యాన్లు తిరగకపోవడం ఒకవైపు ఎండ వేడి ఉండడంతో ఇబ్బందులకు గురవుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలు తీసుకుని వెళ్లినప్పటికీ పరిష్కారం కావడం లేదని రైతుల ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేసి స్థానిక వరికోలు నివాసి స్థానిక సంస్థల ఉమ్మడి వరంగల్ జిల్లాఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్వగ్రామం వరికోలు కావడం ప్రత్యేక చూపించడం మూలంగా వరి కోల్ గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరిగాయి. పరకాల నియోజకవర్గం లోని అన్ని రైతు వేదికలో రైతులు కూర్చునేందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించడం రైతులకు తాము పండిస్తున్న పంటలలో మేలుకోలు నేర్పించేందుకు శాస్త్రవేత్తలతో ఆన్లైన్ ద్వారా కార్యక్రమాలు జరుగుతుండగా వరికోలు రైతు వేదికలో అలాంటి సౌకర్యాలు లేకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరికోలు గ్రామంలో నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుండగా మారిన పరిస్థితుల్లో వరికోల్లో సమస్యలు పరిష్కార కావడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదికలలో రైతులకు సమావేశాలు ఏర్పాటు చేసి నూతన వ్యవసాయ విధానంలో పంటలు పండించేందుకు శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులతో పలు సూచనలు అందజేయాలని ఆదేశించడం తెలిసిందే. పలు గ్రామాలలో ఉన్నటువంటి రైతు వేదికలలో డిజిటల్ స్క్రీన్ ఏర్పాటుచేసి రైతులకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు సలహాలు సూచనలను ఆన్లైన్ ద్వారా రైతులకు సమావేశపరిచి తెలియజేసే విధంగా ఏర్పాటు జరుగుతుండ గా పరకాల నియోజకవర్గం లోని ఆదర్శ గ్రామంగా పిలవబడిన వరి కోలి గ్రామంలోని రైతు వేదికను పట్టించుకున్న అధికారులు పాలకులు లేకపోవడంతో సమస్యల వలయంలో ఉంది. రైతు వేదికకు సమీపంలోనే ఉపాధి హామీ పథకం కు సంబంధించిన చెట్ల పెంపకం జరుగుతుండగా మొక్కలను సంరక్షించవలసి న చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా రైతు వేదిక సమస్యలను పరిష్కరించాలని రైతుకోరుతున్నారు. చెత్త చెదారంతో నిండిపోయిన రైతు వేదిక పరిసరాలువరి కోళ్ల రైతు వేదికలో నిరంతరము రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయడం ఆ సమావేశాల్లో అధికారులు రైతు లు పాల్గొంటారు. రైతు వేదిక చుట్టుపక్కల చెట్లు ఏపుగా పెరగడం కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా రైతు వేదికకు వెళ్లాలంటేనే రైతులు జంకె పరిస్థితి కనిపిస్తుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులు ప్రజాప్రతినిధులు చేస్తున్న ప్రకటనలు అమలుకు నోచుకోవడ లేదని పలువురు విమర్శిస్తున్నారు. రైతుకు వేదిక సమీపంలో పెరిగిన చెట్లను తొలగించడంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.





# కాళేశ్వరంలో... శ్రావణ సందడి

### భక్తులతో కళకళలాడిన కాళేశ్వర క్షేత్రం

కాళేశ్వరం ఆగస్టు 2 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం లో శుక్రవారం శ్రావణ సందడి నెలకొంది. ఉదయం నుండే వివిధ ప్రాంతాల నుండి భక్తులు కాళేశ్వర క్షేత్రానికి చేరుకొని గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకాలు శ్రీ శుభానంద దేవి ఆలయంలో మహిళలు కుంకుమార్చన పూజలు నిర్వహించారు. సాయంకాల సంధ్య సమయంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో భక్తులు లక్ష పత్రి పూజలను చేసుకున్నారు. దీంతో కాళేశ్వర క్షేత్రం భక్తులతో కళకళలాడింది.దేవస్థానం క్యూలైన్లలో గోదావరి స్నానాల ఘాటు వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాళేశ్వరం ఎస్సై జి. తమాషా రెడ్డి పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.





# సిల్వర్ మెడల్ అందుకున్న జిల్లా ఇంచార్జి కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 2, మేజర్ న్యూస్ (సూర్య): హైదరాబాద్ లోని రాజ్ భవన్ లోని ప్రజా దర్బార్ హాల్ లో సంపూర్ణ అభియాన్ సమ్మన్ సమరోహ్ కార్యక్రమం జరిగింది.తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్, సిఎస్, ఉన్నత అధికారుల చేతుల మీదుగా మహబూబాబాద్ అదనపు కలెక్టర్ (ఇంచార్జీ కలెక్టర్) లెనిన్ వత్సల్ టోప్పో సిల్వర్ మెడల్ స్వీకరించారు.

# దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ, ఇంజనీరింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఆగస్టు 02 ,మేజర్ న్యూస్ సూర్య: దేవాదుల ప్రాజెక్టుకు సంబందించిన భూసేకరణ పనులు, ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పడం లాల్ నెగి జాయింట్ సెక్రటరీ(మినిస్ట్రీ అఫ్ సివిల్ ఏవియేషన్) అన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన పడం లాల్ నెగి జాయింట్ సెక్రటరీ( మినిస్ట్రీ అఫ్ సివిల్ ఏవియేన్ ) శనివారం దేవాదుల ప్రాజెక్ట్ పనుల పురోగతి ని కలెక్టరెట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై ఏ ఏ పనులు ఏ దశలోఉన్నాయో తెలుసుకున్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతి







ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 2,56 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్టు పనులు 85 శాతం పూర్తయ్యాయని తెలిపారు. త్వరలో మిగతా వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. మొత్తం 3 విడతలుగా చేపట్టిన ఏడు ప్యాకేజి లకు సంబందించిన పనులు త్వరగా అయ్యేలా క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ పర్యవేక్షిస్తున్నా మన్నారు . సమావేశంలో సి డబ్ల్యూ సి డైరెక్టర్ శ్రీనివాస్, కేంద్ర జల వనరుల సైంటిస్ట్ గౌతం , ఇరిగేషన్ ఎస్ ఈ సుధీర్, ఈ ఈ ప్రవీణ్, వినయ్ బాబు, మంగ్లీ లాల్, డి ఈ, ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్ ల బహూకరణ

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 02,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దివంగత రాపోలు వెంకట రెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారుడు రాపోలు శేషారెడ్డి సుమారు నలభై వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగ్ లను బహుకరించారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో శేషారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో విద్యాను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధనతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.ప్రధానోపాధ్యాయుడు లింగమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాగ్ లను బహూకరించిన శేషారెడ్డి ,రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్ర,రంజిత్ కుమార్,పీఆర్టియుమండల అధ్యక్షుడు పి.డి గిరెడ్డి.ప్రమోద్ రెడ్డి,రుద్రమదేవి, ఎం,శ్రీనివాస్,రవీందర్,డి. శ్రీనివాస్,మురళి, అనసూయ ,కృపమ్మ,సలావుద్దీన్,సోమేశ్వరి ,రవి తదితరులు పాల్గొన్నారు.




## మీసేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఈడిఎం




కాటారం, ఆగస్టు 02, మేజర్ సూర్య న్యూస్: మీసేవ కేంద్రాల్లో అధిక రుసుము వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని ఈడిఎం శ్రీకాంత్ హెచ్చరించారు . కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని మీ సేవ కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మీసేవ కేంద్రాలు పారిదర్శకంగా పని చేయాలని, నిబంధనలు అధిక్రమించి అధికంగా వసూళ్లకు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరులకు స్పష్టంగా కనిపించేలా పౌర సేవలు, చార్జీలను ప్రదర్శించాలని సూచించారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలని నిర్వాహకులకు సూచించారు .

## కలెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిల్పూర్ కాంగ్రెస్ నాయకులు



స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్), ఆగస్టు02,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా షేక్ జన్మదినం సందర్భంగా చిల్పూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొలెపల్లి రంజిత్ రెడ్డి,నామాల మల్లేష్ , పసుల వెంకటేష్ , నామాల రవి తదితరులు పాల్గొన్నారు.

# అల్లం బాలకిషోర్ రెడ్డి సేవలు అభినందనీయం

నిరుపేదలకు స్వంత ఖర్చులతో
ఇళ్లు నిర్మించే ఆలోచనలో బాలకిషోర్

కిషోర్ రెడ్డి ప్రణాళికలు చూస్తే
ప్రత్యర్థుల గుండెల్లో రైలు పరిగెత్తుతాయి

ఇది ట్రైలర్ మాత్రమే...
రానున్న రోజుల్లో మరిన్ని సేవలకు శ్రీకారం

జిల్లా నాయకులు - వీరగోని రాజ్ కుమార్

గీసుగొండలో ఘనంగా అల్లం బాలకిశోర్ రెడ్డి జన్మదిన వేడుకలు
పలుచోట్ల అన్నదానం...పండ్ల పంపిణీ



గీసుగొండ ఆగస్టు 02 మేజర్ న్యూస్(సూర్య)నిరుపేదలకు అల్లం బాలకిషోర్ రెడ్డి చేస్తున్న సేవలు ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో మరిన్ని సేవలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్ తెలిపారు.శనివారం మండలకేంద్రంలో ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు.బాలకిశోర్ రెడ్డి పై మాదాసి ప్రేమ్ రాజ్ రూపొందించిన పాటల సిడిని వీరగౌనిరాజ్ కుమార్,అల్లం మర్రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం జిల్లా నాయకులు రాజ్ కుమార్ మాట్లాడుతూ పేదల కష్టాల్లో పాలుపంచుకుంటూ వారికి అండగా నిలుస్తున్న అల్లం బాలకిషోర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.మండలంలో కొందరు రాజకీయ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి,రాజ్ కుమార్,కొండా వర్గంతో కలిస్తే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వమని బెదిరిస్తున్నారని,వాళ్ల బెదిరింపులకు, అవాకులు చేవాకులకు ఎవ్వరూ భయపడటం లేదని అన్నారు.ఇళ్ళు లేని నిరుపేదలకు అల్లం బాలకిషోర్ రెడ్డి స్వయంగా ఇల్లు నిర్మించే ఆలోచన చేస్తున్నారని ప్రకటించారు.ఎస్సీ,బీసీ కార్పొరేషన్ లోన్ లు ఇప్పిస్తామని కమిషన్ తీసుకుంటున్న నాయకులకు సైతం ఆయన హెచ్చరించారు. నిరుపేదలకు కార్పొరేషన్ తరహాలో తమ



చేయూతను అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.రానున్న రోజుల్లో అల్లం బాలకిషోర్ రెడ్డి ప్రణాళికలు,వ్యూహాలు చూస్తే తట్టుకోలేరని, ప్రత్యర్థుల గుండెల్లో రైలు పరిగెడతాయని అన్నారు.కార్యక్రమంలో అల్లం మర్రెడ్డి,గోనె మల్లారెడ్డి,దౌడు బాబు, డోలే చిన్ని, కక్కర్ల సురేష్,కోల కుమారస్వామి,రడం శ్రీధర్,పోగాకు కిష్టయ్య,దొనికెల రాములు,పొగాకు బిక్షపతి,మేకల యాకూబ్,బోడిగే శోభన్ బాబు,మంద అనిల్,కొమురయ్య,రాజు,కుమార స్వామి,రాజేందర్,వేణురాజేష్,బుర్ర కవిత, జన్ను రేణుక,అల్లం బాలకిషోర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాడినఅన్నం...!గొడ్డుకారం..!!

# ఇదేనా పిల్లలకు ఇచ్చే ఆహారం



మొదటి పేజీ తరువాయి..

తెలుసుకున్నారు. మహబూబాబాద్ గురుకుల పిల్లలకు కారం తో బ్రేక్ ఫాస్ట్ పెట్టడం ఏంటని..?, మాడిపోయిన, ముద్దలఅన్నం తినలేక ఖాళీ కడుపులతోనే తరగతి గదుల్లోకి విద్యార్థులు వెళ్లాల్సిన పరిస్థితి ఏమిటని మాజీమంత్రి సత్యవతిరాథోడ్ సిబ్బందిని నిలదీశారు. మాజీముఖ్యమంత్రి కేసీఆర్ 284 గా ఉన్న గురుకులాలను 1,023 గురుకులాలకు పెంచిండు, 1,60,000 మంది ఉన్న గురుకులాల్లో కేసీఆర్ ఆరు లక్షల మంది విద్యార్థులు చదివే సౌకర్యాలు కల్పించారన్నారు.సీఎం గొప్పలు చెప్పుకోవడం, డప్పులు కొట్టించుకోవడం కాదు.విద్యార్థుల తిప్పల్లు తీర్చండన్నారు.మరి మీరు చేస్తున్నదేమిటి అని తీవ్రంగా ప్రశ్నించారు.సాక్షాత్తు జిల్లాకలెక్టర్, జిల్లా అధికార యంత్రాంగం అంతా ఉండే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనే పరిస్థితి ఇంత దారుణాతి దారుణంగా ఉంటే జిల్లా అంతటా పరిస్థితి మరెలా ఉంటుందో ఆలోచించడానికే భయం వేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ ఆనవాళ్లు మారుస్తా అంటే ఏమిటి రేవంత్ రెడ్డి ఆనవాళ్లు మార్చడం అంటే హాయిగా ఉన్న విద్యార్థులను ఆకలితో చంపడమో.., అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరేలా చేయడమె నా.. లేదంటే టీసీలు తీసుకుని వాళ్ళు పారిపోయేలా పరిస్థితులను దిగజార్చడమో ఇదేనా మీరు సాధించిన మార్పు అంటూ మండిపడ్డారు. ఇక్కడ పరిస్థితి మారాలి, పరిశుభ్రత పెరగాలి, పౌష్టికాహారం పెట్టాలి. చక్కని విద్యాబోధన జరగాలి. మీ.. వెకిలి చేష్టలతో, అసమర్థ పనితీరుతో విద్యార్థులు ఇబ్బంది పడితే చూస్తూ ఊరుకోం అని తీవ్రస్థాయిలో ఆమె హెచ్చరించారు.





# నగర పరిధి లోని జంక్షన్ లను సుందరం గా తీర్చిదిద్దాలి

## నగర మేయర్ గుండు సుధారాణి

## కమిషనర్ తో కలిసి జంక్షన్ ల స్థితి గతులు, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ పరిశీలన

## స్పాంజ్ పార్క్ ల ఏర్పాటుకు స్థల పరిశీలన

వరంగల్ టౌన్, ఆగస్టు 02, మేజర్ న్యూస్ సూర్య: నగర పరిధి లోని జంక్షన్ లను సుందరం గా తీర్చిదిద్దాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి జంక్షన్ ల స్థితి గతులు, శానిటేషన్ తో పాటు టౌన్ ప్లానింగ్ సంబంధిత అంశాలను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భం గా బల్దియా ప్రధాన కార్యాలయం ముందు, జెమినీ టాకీస్ జంక్షన్, పోతన రోడ్ లో గల జెండా ప్రాంతం ముందు, రామన్నపేట స్థూపం వద్ద, బి ఆర్ నగర్ ప్రాంతం లో, ఉర్సు జంక్షన్, ఉర్సు బండ్ వినాయక నిమజ్జన ప్రాంతం, నాయుడు పెట్రోల్ పంపు జంక్షన్ మెట్టుగుట్ట జంక్షన్ ఫాతిమా జంక్షన్, రెడ్ క్రాస్ భవన్ వద్ద గల హనుమాన్ ఆలయం, హన్మకొండ కలెక్టర్ నివాస భవనం ముందు, కాళోజీ జంక్షన్ ములుగు రోడ్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో లో జంక్షన్ ల స్థితి గతులు శానిటేషన్ టౌన్ ప్లానింగ్ సంబంధిత అంశాలను పరిశీలించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ జెమినీ టాకీస్ జంక్షన్ ను విస్తరించి అభివృద్ధి చేయాలని పోతన నగర్ జంక్షన్ ప్రాంతం లో కల్వర్టు నిర్మించి గ్రీనరీ ఏర్పాటు చేసేలా చూడాలని తెలిపారు. ఉర్సు గుట్ట ప్రాంతంలోని జంక్షన్ వద్ద పక్షుల బొమ్మలకు పెయింటింగ్స్ వేయించి సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఉర్సు గుట్ట ప్రాంతం నుండి నాయుడు పెట్రోల్ పంపు వరకు డివైడర్ల మధ్యలో మొక్కలు నాటించాలని పేర్కొన్నారు. మెట్టుగుట్ట ప్రాంతంలో ప్రధాన రహదారి పై గల జంక్షన్ ను అభివృద్ధి చేయాలని, ఇదే ప్రాంతంలో స్థానికుల ఫిర్యాదు మేరకు స్పందించిన మేయర్ డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా చూడాలని అధికారులను ఆదేశించా రు. కాజీపేట రైల్వే స్టేషన్ ప్రాంతంలో గల జంక్షన్ ను విస్తరించాలని, ఫాతిమా జంక్షన్ ప్రాంతంలో సందర్శించి అక్కడ ఉన్న వావ్



వరంగల్ లోగో ప్రాంతంలో మొక్కలు పెరిగి అట్టి లోగో దెబ్బతిని ఉందని అట్టి లోగో కు వెంటనే మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. కాళోజీ జంక్షన్ ప్రాంతంలో జంక్షన్ ను అభివృద్ధి చేయాలని, ములుగు రోడ్డు జంక్షన్ ను విస్తరించి అభివృద్ధి చేయాలని తెలిపారు.

### స్పాంజ్ పార్క్ ల ఏర్పాటుకు స్థల పరిశీలన....

ఇటీవల సిడిఎంఎ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నగరంలో స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపించాలని కమిషనర్ కు సూచించిన నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణతో పాటు వర్షాకాలంలో నీటిని పీల్చుకొని భూమి లోకి పంపించి భూగర్భ జలాలను పెంపొందించడానికి వీలుగా స్పాంజ్ పార్క్ లను ఏర్పాటు చేయడానికి పోతన రోడ్డు తో పాటు బృందావన్ కాలనీలో రెండు చోట్ల మేయర్ కమిషనర్ లు స్థల పరిశీలన జరిపారు. కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇన్చార్జ్ ఎస్ ఈ, సిటీ ప్లానర్ మహేందర్, రవీందర్ రాడేకర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి ,ఈ ఈ లు రవికుమార్, సంతోష్ బాబు, మాధవి లత, ఏ సి పి రజిత ,సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, టి పీఎస్ లు ఏర్షాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.







# జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు

## భూపాలపల్లి ప్రధాన ఆసుపత్రిలో త్వరలో సీటి స్కాన్ సేవలు

## స్కాన్ మిషన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 02 మేజర్ న్యూస్: త్వరలో జిల్లా ప్రజలకు అత్యాధునిక సీటి స్కాన్ సేవలు అందుబాటులోకి రానున్నాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రిని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సందర్శించారు. ఆసుపత్రిలో నూతనంగా రూ.3 కోట్ల 10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఆధునిక సీటీ స్కాన్ మిషన్ పనులను పరిశీలించారు. ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ఈ యంత్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రిలోని ప్రతి వార్డు తిరుగుతూ రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న వైద్య రంగ అభివృద్ధి చర్యలు వివరించారు. రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన సదుపాయాల కల్పనపై వైద్య సిబ్బందితో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, రాబోవు రోజుల్లో ఈ ఆసుపత్రిని 300 బెడ్స్ కు పెంచుతామని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పాలనలో వైద్యాన్ని నిర్లక్ష్యం చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ ఇతర వైద్య సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## జిల్లాలో సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 02 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శనివారం జనగామ పట్టణంలోని సుదర్శన్ ఫర్టిలైజర్ షాపును కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను, ఇప్పటి వరకు జరిగిన అమ్మకం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా విషయం లో రైతులకు ఇబ్బంది కలిగించవద్దని,జిల్లా లో సాగు కు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమం లో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండలోని సాంఘిక సంక్షేమ బాలుర, బాలికల వసతి గృహాలను తనిఖీ చేసిన కలెక్టర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 02, మేజర్ న్యూస్ సూర్య: హాస్టల్స్ విద్యార్థులకు నాణ్యమైన, మెనూ ప్రకారం భోజనం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ గాంధీ నగర్ టీవీ టవర్ సమీపంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతిగృహం (బి), హనుమకొండ బాలసముద్రంలోని బాలికల కళాశాల వసతి గృహం (ఏ)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలకు సంబంధించిన వివిధ రకాల రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, వారి హాజరు శాతం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లలో ఉన్న కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులను పరిశీలించారు. విద్యార్థులకు ఏయే రోజులలో ఆహార పదార్థాలను అందించాలని తెలియజేసే మెనూ





చార్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహ కార్యాలయాలు, కిచెన్, స్టోర్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్ డైనింగ్ హాలులో విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వసతి గృహాలకు సంబంధించిన వివరాలను సంబంధిత హాస్టల్ వార్డెన్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, తాజా కూరగాయలనే వంటలలో వినియోగించాలన్నారు. హాస్టల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరును అందించాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించినప్పుడు విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను నమోదు చేయాలన్నారు. హాస్టల్స్ లో రోజు అటెండెన్స్ తో పాటు వివిధ రికార్డుల నిర్వహణ తప్పనిసరిగా చేయాలన్నారు. హాస్టల్స్ లో సిబ్బంది ఒకరు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, ఏఎస్ డబ్ల్యూఓ కృష్ణ, వార్డెన్లు రవికుమార్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడిపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### మామూనూరు లో ఏరువాక సాగుబడి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

### ప్రధానమంత్రి చే వర్చువల్ గా వారణాసి నుండి నిర్వహించిన పీఎం కిసాన్ సమ్మన్ నిధి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

ఖిలా వరంగల్, ఆగస్టు 02 మేజర్ న్యూస్ సూర్య: పంట మార్పిడిపై రైతులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలోశనివారం ఏర్పాటుచేసిన 'ఏరువాక రైతు బడి ' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వ్యవసాయ శాఖ డైరెక్టర్ అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు తో కలిసి పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగాపీఎం నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్ వారణాసి నుండి వర్చువల్ గా నిర్వహించిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు రైతులు వ్యవసాయ శాఖ అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏరువాక రైతు బడి అనే కార్యక్రమాన్ని ప్రయోగాత్మక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతును రాజు చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. దీనిని రైతులందరూ వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడి సాధించాలని కలెక్టర్ రైతులకు సూచించారు. జిల్లాలో సన్న బియ్యం పంటతో పాటు కూరగాయలు, పందిరి సాగు మొక్కలు, కంది, పెసర, జొన్న, మొక్కజొన్న తదితర పంటలు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ విధి విధానాలను వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారులు , వ్యవసాయ శాస్త్రజ్ఞులతో పంటలపై అవగాహన కల్పిస్తూ ప్రోత్సాహం కల్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. జిల్లా వ్యవసాయ శాఖ డైరెక్టర్ అనురాధ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ పంటల ఆరోగ్య దీపిక కార్డులను తయారు చేసి ఎరువుల వివరాలను పొందుపరిచే




విధంగా తయారుచేసి రైతులకు అవగాహన కల్పించడం తో రైతులు హర్షం వ్యక్తం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ రైతుల కు పంట ఆరోగ్య దీపిక కార్డులు అందించడం పట్ల కరతాల ధ్వనులతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, మండల స్పెషల్ ఆఫీసర్ మరియ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, సైంటిస్టులు రైతులు పాల్గొన్నారు .అనంతరం ఎనుమాముల లోని అక్షయపాత్ర బోజన తయారి యూనిట్ ను సందర్శించి బోజన తయారి విధానాన్ని పరిశీలించారు హైజినిక్ క్వాలిటీ భోజనం తయారు చేసే విధానాన్ని కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## తల పండిన అనుభవం యువ ఉత్సాహం

### గిరిజన జర్నలిజానికి నవశకం

### ట్రైబల్ వెల్ఫేర్ జర్నలిస్ట్స్ అసోసియేషన్

### టి యు డబ్ల్యు జె ఐ జె యు జిల్లా అధ్యక్షులు

### చిత్తనూరి శ్రీనివాస్

కురవి ఆగస్టు 2; మేజర్ న్యూస్ (సూర్య): తల పండిన జర్నలిస్టుల అనుభవం, యువ జర్నలిస్టుల ఉత్సాహం కలగలిస్తే గిరిజన పత్రికా రంగానికి కొత్త ఊపిరి వస్తుందని, తద్వారా గిరిజన సమస్యలు ప్రపంచానికి బలంగా చేరుతాయని టి యు డబ్ల్యు జె ఐ జె యు జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. శనివారం మహబూబా బాద్ జిల్లా కురవిభద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో, గిరిజన జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ట్రైబల్ వెల్ఫేర్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభల కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు.మహాసభ కేవలం ఒక వేదిక మాత్రమే కాదని, గిరిజన పత్రికా రంగానికి నూతన దిక్సూచిగా ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు జరిగే ఒక యజ్ఞమని శ్రీనివాస్ పేర్కొన్నారు. 'ఐక్యత బలం, సంఘటిత శక్తి' ఏకమై ఈ సభల ద్వారా గిరిజన జర్నలిస్టులు నూతన ఒరవడిసృష్టించబడి తద్వారా గిరిజన సమాజం యొక్క సమస్యలు, సంస్కృతి, సంప్రదాయాలు, కళా రూపాలు బలంగా ప్రపంచానికి ఎలుగెత్తి చాటాలని ఆయన అన్నారు.గిరిజన జర్నలిజంలో కొత్త ఆలోచనలకు, ఆవిష్కరణలకు ఈ మహాసభ నాంది పలుకుతుందని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో టి డబ్లుజెఏ ఆహ్వాన కమిటీ జిల్లా కన్వీనర్ బానోతు లక్ష్మణ్ నాయక్, టి డబ్లుజెఏరాష్ట్ర కమిటీ సభ్యులు తాటి సుదర్శన్,టి డబ్లుజెఏఆహ్వాన కమిటీ కో కన్వీనర్లు మహేందర్ నాయక్, వెంకటేష్, బాలు నాయక్, బోడ శరత్ నాయక్, మోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల పట్ల గౌరవంగా మెలగాలి




### ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ

వరంగల్ లీగల్ ఆగస్టు 2: మేజర్ న్యూస్ (సూర్య) వయోవృద్ధుల పట్ల ప్రేమతో గౌరవంగా మెలగాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవ సంస్థ చైర్మన్ విబి నిర్మల గీతాంబా అన్నారు. మహాత్మాగాంధీ స్మారక వైద్యశాలలో శనివారం హనుమకొండ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం-2007 పై ఏర్పాటుచేసిన శిక్షణ సదస్సులోప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తొలుత జ్యోతి ప్రజ్వలన అనంతరం శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించి న్యాయమూర్తి మాట్లాడుతూ, తెలంగాణా లోనే రెండవ అతిపెద్ద ప్రభుత్వ వైద్యశాలయైన మహాత్మాగాంధీ స్మారక వైద్యశాలతో పాటు అన్నీ ప్రభుత్వ వైద్యశాలలలో వయోవృద్ధులకు మెరుగైన వైద్యసేవలందించా లన్నారు. వయోవృద్ధులకు ప్రత్యేక వార్డులను ఇతర సౌకర్యాలను ఏర్పాటుచేసి వారికి మర్యాదపూర్వకమైన వైద్య సేవలు అందించాల న్నారు. ప్రతి కుటుంబంలో కొడుకులు, కోడళ్ళు,కూతుళ్ళు, ఇంటిలోని పెద్దవారిపట్ల ప్రేమ గౌరవ మర్యాదలతో మెలగాలని, వీరిని చూసి ఇంట్లోని పిల్లలుకూడా పెద్దవారితో సన్నిహితంగా ప్రేమగా మెలుగుతారని, అప్పుడు కుటుంబంలో చక్కని ప్రశాంత వాతావరణం నెలకొంటుందని అన్నారు.తల్లిదండ్రులు, పెద్దలు ఇచ్చిన ఆస్తులను అనుభవిస్తూ వారిని వృద్ధాశ్రమాలలో వేయడం తగదన్నారు. ప్రజలకు వైద్యశాలలపై విశ్వాసం పెరిగేవిధంగా వైద్యులు, ఇతర సిబ్బంది సేవలందించాలన్నారు. అనంతరం ఎం.జి.ఎం.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఎం.జి.ఎం.ఆసుపత్రి లో సీనియర్ సిటిజన్స్ కి మంచి వైద్య సేవలు అందిస్తున్నామని, వారికి ప్రత్యేక ఓ.పి. విభాగాన్ని ఏర్పాటు



చేశామని, త్వరలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం హెల్పేజ్ ఇండియా సంస్థ రాష్ట్ర కొ-ఆర్డినేటర్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమస్యలపై హెల్పేజ్ ఇండియా సర్వే లోని ప్రధానాంశాలను తెలుపుతూ 2007 తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం, సీనియర్ సిటిజన్స్ కోసం చేసిన ముఖ్యమైన చట్టాలను, వైద్య సేవలకు సంబంధించిన చట్టాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి,న్యాయమూర్తి ఎం.సాయికుమార్, సమన్వయకర్త డాక్టర్ మమత, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దామెర నర్సయ్య,తేరాల యుగంధర్, చైల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, కార్యవర్గ సభ్యులు నాగులగాం నర్సయ్య, మార్క రవీందర్ గౌడ్, సత్యనారాయణ,గంటి సాంబయ్య, గంగారపు యాదగిరి, వైద్య సిబ్బంది, నర్సులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి నియోజకవర్గ ఏవైఎస్ కన్వీనర్ గా రాజయ్య

టేకుమట్ల ఆగస్టు 02 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి నియోజకవర్గం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ గా అరకొండ రాజయ్యను ఎన్నుకున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పుల్ల ప్రేమ్ సాగర్ లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం టేకుమట్ల మండల కేంద్రంలో అరకొండ రాజయ్యకు నియామక పత్రం అందజేసినట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనే లక్ష్యంగా, బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై, అత్యాచారాలు, హత్యలపై అరకొండ రాజయ్య సుదీర్ఘ పోరాటం చేశారని, టేకుమట్ల మండలంలోని కుందన పల్లి గ్రామానికి చెందిన అరకొండ రాజయ్య ప్రస్తుతం టేకుమట్ల మండల అంబెడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొనసాగుతున్నారని, అరకొండ రాజయ్య దళిత సామాజిక వర్గానికి





చేసిన సేవలను గుర్తించి ఆయనను భూపాలపల్లి నియోజకవర్గ కరీంనగర్ ప్రకటించడం జరిగిందని వారన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన భుప్పాలపల్లి నియోజకవర్గం అరకొండ రాజయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో, భూపాలపల్లి నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారేపల్లి కొమురయ్య, మండల నాయకులు కొలుగూరి సదానందం, అరకొండ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముర్రు పాలతో బిడ్డకు శ్రేష్టం




చిట్యాల ఆగస్టు 2 మేజర్ న్యూస్: పుట్టిన బిడ్డకు ముర్రి పాలను పటిస్తే శ్రేష్టకరమని స్థానిక ఎంపీడీవో జయశ్రీ అన్నారు. శనివారం చిట్యాల సెక్టార్ పరిధి మండల కేంద్రంలోని ఒకటవ అంగన్ వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి చిన్నపిల్లలకి అన్న ప్రాసన అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జయశ్రీ పాల్గొని మాట్లాడుతూ ప్రతి మహిళ డెలివరీ అయిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని, తల్లి పాలలో రోగ నిరోధక శక్తి కలిగి ఉండడంతో అనారోగ్యం బారిన పడకుండా ఉపయోగ పడతాయన్నారు. బాలమృతం సమతుల ఆహారం, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పా టించాలని, వర్షాకాలంలో పరిశుభ్రమైన మంచినీటిని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయప్రద అంగన్ వాడీ టీచర్స్ చింతల సంధ్యారాణి, భాగ్యలక్ష్మి, అరుణ, భాగ్యమ్మ, సుజాత, జ్యోతి, ఆశా వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.




# ఖైదీలకు న్యాయ సహాయం కొరకే లీగల్ ఎయిడ్ క్లినిక్ లు

### ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబా

వరంగల్ లీగల్: ఆగస్టు 2: మేజర్ న్యూస్ (సూర్య): ఖైదీలకు న్యాయ సహాయం సలహాల కొరకే లీగల్ ఎయిడ్ క్లినిక్ లు ప్రారంభించామని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవ సంస్థ చైర్మన్ వి.బి నిర్మల గీతాంబా అన్నారు.మామునూరు, తిమ్మాపూర్ ఓపెన్ ఎయిర్ సబ్ జైల్లో శనివారం లీగల్ ఏయిడ్ క్లినిక్ ను న్యాయమూర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ఖైదీలకు న్యాయ సహాయం, సలహా, ప్రాతినిధ్యం కల్పించడం,తద్వారా వారు తమ హక్కులను తెలుసుకోవడానికి, న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకోవడానికి జైలులో న్యాయ సహాయ క్లినిక్ ను ఏర్పాటు చేశామన్నారు.న్యాయ సహాయ



క్లినిక్లు ఖైదీలకు వారి హక్కులను తెలియజేయడానికి, న్యాయవాదులను సంప్రదించడానికి, ముఖ్యంగా పేద, వెనుకబడిన వర్గాల వారికి న్యాయపరమైన ప్రక్రియలలో సహాయం చేయడానికి, ఖైదీల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడానిక, వారి కేసులను సమర్థవంతంగా వాదించడానికిఉపయోగపడుతుందన్నారు.ఈ క్లినిక్లు ఖైదీలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం పెంచుతాయని, న్యాయపరమైన ప్రక్రియలలో మరింత చురుకుగా పాల్గొనేలాప్రోత్సహిస్తాయన్నారు. ఈ క్లినిక్లు తరచుగా ఉచిత లేదా తక్కువ ఖర్చుతో కూడిన న్యాయ సేవలను, బెయిల్, శిక్ష, అప్పీళ్ల వంటి సమస్యలను పరిష్కరించడానికి సహాయపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సేవా సంస్థ కార్యదర్శి ,న్యాయమూర్తి కే సాయికుమార్, జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ వెంకటేశ్వర స్వామి, జైలర్ కే.పూర్ణచందర్, మామునూరు సి.ఐ. రమేష్, డిప్యూటీ జైలర్ ఎం.సుధాకర్ రెడ్డి, మామునూరు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి

రాయపర్తి, ఆగస్టు 2(మేజర్ న్యూస్ సూర్య); మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల ప్రత్యేక అధికారిని, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులను, పాఠశాల పరిసరాలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు సురేందర్ తదితరులు ఉన్నారు.



## హోమ్ బెస్ట్ ఎడ్యుకేషన్ ప్రత్యేక కిట్ విద్యార్థికి అందజేసిన విద్య శాఖ అధికారులు




ఏటూరునాగారం. ఆగష్టు 2. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండలం లోని రాంపూర్ గ్రామం నందు గల దివ్యాంగుడు అయినటు వంటి తోలెం జీవన్ కుమార్ తండ్రి ప్రభాకర్ కి హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ ఇంటి వద్దనే విద్యను అభ్యసించేలా రాష్ట్ర ప్రభుత్వం అందించబడిన ప్రత్యేక కిట్ ను జిల్లా విద్యాశాఖ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ గొల్లపల్లి సాంబయ్య ,మండల విద్యా శాఖ అధికారి కొయ్యడ మల్లయ్య, జిల్లా కోఆర్డినేటర్ అర్షం రాజు లు వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఐఇఆర్పీలు స్వరూప, రమేష్ లు ఈ కిట్ ను ఉపయోగించే విధానం విద్యార్థికి సూచించారు. ఈ కిట్టు ద్వారా ఆ విద్యార్థి ఇంటి వద్దనే ఉంటూ విద్యను అభ్యసించడానికి వీలుగా ప్రత్యేకమైన పరికరాలు అందుబాటులో ఉంటాయి,వీటి ద్వారా ఐఏఆర్పిలు మరియు విద్యార్థి యొక్క తల్లిదండ్రులే స్వయంగా విద్యను అభ్యసించేలా ఈ పరికరాలు ఉపయోగపడడం జరుగుతుంది.

### మావోయిస్టు వారోత్సవాల నేపద్యంలో

## అలర్ట్ అయిన పోలీసులు

### తనిఖీలను ముమ్మరం చేసిన అధికారులు



వాజేడు ఆగస్టు 2 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలం లోని చంద్రుపట్ల క్రాస్ రోడ్డు వద్ద పేరూరు సబ్ ఇన్స్పెక్టర్ గుర్రం కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీలను ముమ్మరం చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించారు. అంతే కాకుండా వారి వేలిముద్రలను కూడా పరీక్షించారు .ఆగస్టు 3 వరకు మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు .ఈ తనిఖీలలో సివిల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

### అనారోగ్యంతో బాధపడుతూ క్రిమిసంహారకమందు సేవించి మహిళ ఆత్మహత్య



కేసముద్రం,ఆగస్టు 2: అనారోగ్యంతో బాధపడుతూ నర్సమ్మ (60) అనే మహిళ క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ట్రైనీ ఎస్ఐ నరేష్ తెలిపారు. శనివారం ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటగిరి గ్రామానికి చెందిన మల్లూరి నర్సమ్మ కొన్ని సంవత్సరాలుగా అ నారోగ్య సమస్యలతో బాధపడుతుంది. ఆమెను చాలా సార్లు హాస్పిటల్ లో చూపించిన ఆమె ఆరోగ్యం కుదుట పడలేదు. ఆమె ఆరోగ్యం ఎప్పటికీ కుదుట పడదేమోనని తరచూ బాధపడుతూ ఉండేది. శనివారం ఉదయం వారి వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి క్రిమిసంహారక మందు తాగి ఇంటికి రాగా విషయాన్ని గమనించిన మృతురాలు నర్సమ్మ కోడలు వెంటనే అదే ఊర్లో ఉంటున్న నర్సమ్మ అల్లుడికి ఫోన్ చేసి ఆటోలో మహబూబా బాద్ తీసుకొని వస్తూ మార్గమధ్యలో అంబులెన్స్ లో ఎక్కించి మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కు తీసుకువచ్చి చికిత్స చేపించుచుండగా నర్సమ్మ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి మృతురాలి కొడుకు యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ట్రైనీ ఎస్ ఐ నరేష్ తెలిపారు.

# వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ, ఆగస్టు 02 మేజర్ న్యూస్ సూర్య: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల కోసం ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని వృద్ధులతో మాట్లాడారు అనంతరం. తలసీమియా పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.ముందుగా ఎమ్మెల్యేకు రెడ్ క్రాస్ చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, పాలకవర్గం సభ్యులకు ఘన స్వాగతం పలికారు. పూలమొక్క అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసర విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ 60 ఏళ్ల పైబడిన వృద్ధులకు ఉచితంగా డాక్టర్ల సేవలు, చెస్, క్యారమ్ వంటి ఆటల సౌకర్యం అందిస్తామన్నారు. వృద్ధులు సమయం విలువైనదిగా గడిపే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 37 డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో





హనుమకొండలో రాష్ట్రంలో మొట్టమొదటిగా ఈ సెంటర్ ప్రారంభించుకోవడం గర్వకారణమని తెలిపారు. రెడ్ క్రాస్ రక్తదానం, ఇతర సేవలకు రాష్ట్రంలో తొలి స్థానంలో నిలుస్తున్న హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.రెడ్ క్రాస్ సేవలకు మరింత తోడ్పాటు అందించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హనుమకొండ రెడ్ క్రాస్ సందర్శించే విధంగా ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు చేనేత కళాకారులు తయారు చేసిన టవెల్స్ తో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యేకు పాలకవర్గం షీల్ అందించి సత్కరించింది. కార్యక్రమంలో డా. పి. విజయచందర్ రెడ్డి , బొమ్మినేని పాపిరెడ్డి , ఈ.వి. శ్రీనివాస్ రావు , జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డా. ఎం. శేషుమాధవ్, బిళ్ల రమణ రెడ్డి, మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ అధికారి జె. జయంతి, డిఆర్డిఓ పీ.డి. యం. శ్రీను, హనుమకొండ డిఎంహెచ్ఓ అప్పయ్య, అనిత రెడ్డి, వృద్ధులు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మనుగొండలో ఘనంగా బాలకిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు

గీసుగొండ ఆగస్ట్ 02 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మనుగొండ గ్రామంలో ప్రజా సేవకులు,ప్రముఖ పారిశ్రామిక వేత్త అల్లం బాల కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు,వివాహ మహోత్సవ వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.అల్లం బాల కిషోర్ రెడ్డి యువ సైన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా అల్లం మర్రెడ్డి, వీరగుని రాజ్ కుమార్ హాజరై జన్మదిన కేక్ కట్ చేశారు.అనంతరం అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో అల్లం మర్రెడ్డి ,మాదాసి రాంబాబు,గాడుదుల బొంద్యాలు,కందికొండ రాజకుమార్,మరి చిన్న ఎల్లయ్య, ఏంబాడీ పరమేష్,చాపర్తి కనకయ్య, కాయిత అశోక్,ఓదెల ప్రశాంత్, తోట కమలాకర్, ఎంబాడి శంకర్, దేవ నాగరాజ్, చాపర్తి ఎల్లయ్య,తుప్పరి ఉదయ్,పూర్ణచందర్,బాలకిషోర్ యువ సైన్యం,తదితరులు పాల్గొన్నారు.






## ముర్రుపాలె బిడ్డకు శ్రేష్టం

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాసరెడ్డి

ఆత్మకూరు, ఆగస్టు 02: మేజర్ న్యూస్ (సూర్య ): తేనె వద్దు... తీర్థం వద్దు.. ముర్రుపాలే బిడ్డకు శ్రేష్టం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 1వ. తేదీ నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీవో ఎం శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడుతూ.. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని,బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టిస్తే బిడ్డకు జీవితాంతం రక్షణ ఉంటుందని తెలిపారు. ప్రసవించిన వెంటనే, గంటలోపే తల్లులు బిడ్డకు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలని ఎంపీడీవో తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్వేత ,అంగన్వాడీ టీచర్ లు పెరుమాండ్ల దేవమ్మ, పుష్పనీల, కరుణ, సులోచన, శ్రీవిద్య, వాణి ,పద్మ, ఆయాలతోపాటు ఆశాకార్యకర్తలు పలువురు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా బజ్జూరి జన్మదిన వేడుకలు



కురవి ఆగస్టు 2,మేజర్ న్యూస్ (సూర్య): బి ఆర్ ఎస్ మహబూబాబాద్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామం లో ఘనంగా జరిగాయి. బి పి ఆర్ యువ సైన్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకునికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం లో బి ఆర్ ఎస్ మండల సీనియర్ నాయకులు బజ్జూరి వెంకట్ రెడ్డి , మాజీ సర్పంచ్ నర్సింగ వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ దుదిమెట్ల లింగన్న, దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ బజ్జూరి వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు వీరమళ్ళు, యూత్ నాయకులు పూర్ణ చందర్ రెడ్డి , అక్కినపల్లి శ్రీనివాస్, బుడిగె లక్ష్మయ్య , నరేష్, మధు ,మహేష్ ,యాకంబ్రం భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు రఘూత్తం రెడ్డికి ఘన సన్మానం



టేకుమట్ల ఆగస్టు 02 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బండ రఘూత్తం రెడ్డి కి బి ఆర్ ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరానికి ఫోటోగ్రాఫర్ వారి సేవలు అందిస్తున్నారని, శుభ, అశుభ కార్యక్రమాలు జరిగినప్పుడు ఫోటోగ్రాఫర్లు లాంటి దృశ్యాలను వారి కెమెరాలలో బంధించి చిరకాలం జ్ఞాపకాలుగా ప్రజలకు అందిస్తున్నారని, ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెంట రమేష్, నిమ్మల దేవేందర్, కనుమల్ల సారయ్య, కొండ్ర ప్రశాంత్, ఎర్రవెల్లి మహేష్, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### 10 శాతం నుండి 80శాతం వరకు

# అడ్మిషన్ల నమోదు

### ప్రధానోపాధ్యాయులు కుమార్

### ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో

### పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలి

### విద్యార్థుల తల్లిదండ్రులు

నెల్లికుదురు ఆగస్టు2మేజర్ న్యూస్(సూర్య): గతంలో 10 శాతం ఉన్న అడ్మిషన్ల సంఖ్యలు ఎన్బై శాతం వరకు పెంచినఘనత ఉపాధ్యాయుల దేఅని ప్రధానోపాధ్యాయులుకుమార్ అన్నారు.శనివారం మండలంలోని సీతారాం పురం ఎంపియుపిఎస్ పాఠశాల అభివృద్ధికిఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ సహకారం ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. అనంతరం తల్లిదండ్రులతో కలిసి ప్రధానోపాధ్యాయులు





కుమార్ మాట్లాడుతూ గతంలో10% ఉన్నవి ద్యార్థుల సంఖ్యనుగ్రామంలోని ప్రతిఇంటికితిరుగుతూతల్లిదండ్రులకుప్రభుత్వ బడిలో ఉండే నాణ్యత ను, బోధించే విధానాలను వివరిస్తూ80%కి పెంచామని అన్నారు.పాఠశాలకువెళ్లే దారిలో వర్షాల కారణంగానడవడానికి వీలులేని దారిని విద్యార్థుల తల్లిదండ్రులు డోజర్ సహాయంతో నడవడానికి వీలుగా చేశారనిఅన్నారు.పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులుపిల్లలతో మమేకమై విద్యార్థుల మధ్యలో కూర్చొని వారికి అర్థమయ్యే రీతిలో బోధిస్తూ పాఠాలు చెబుతున్నారని అన్నారు.గతంలో విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకువెళ్లారని ఇప్పుడు ఉన్న ఉపాధ్యాయుల శ్రద్ధను చూసిపిల్లలందరినీఈ పాఠశాలకు పంపుతున్నామని అన్నారు.పాఠశాల చుట్టూప్రహరీ గోడ లేకపోవడంతోపిల్లలు లేని సమయంలో గ్రామంలోని ఆకతాయి మూకపాఠశాల ఆవరణంలోవిలాసాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వం ద్వారా ఎంపి ఎమ్మెల్యేసహకారంతోపాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు జక్కుల మహేష్, రాపాక విజయ్,వల్లాల యాకన్న,ధరావత్ సాయిరాం,వేల్పుల సందీప్, ఉపాధ్యాయులు రవీందర్, మధు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




### స్కూల్ బ్యాగ్స్, పెన్నులు

## నోట్ పుస్తకాలు పంపిణీ




వాజేడు వాజేడు ఆగస్టు 2 మేజర్ న్యూస్ సూర్య; మండలంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం , వాజేడు మండలంలోని. మోరుమూరు, బిజినేపల్లి, దూలపురం, ఇప్పగూడెం, గుమ్మడి దొడ్డి, చికుబెల్లి, చేరుకూరు,సారంగపురం, కడేకల్, కృష్ణాపురం, టెకులగూడెం , చంద్రుపట్ల, పెద్ద గొల్లగూడెం, పేరూరు కొత్తూరు, చిన్న గొల్లగూడెం, ధర్మవరం ,అయ్యవారిపేట , గ్రామాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 500 మంది నిరు పేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పెన్నులు,నోట్ పుస్తకాలు , పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులు ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినందనీయమనీ, సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది జి.యస్.యస్ ప్రతినిధులు ముర్రం రాజేష్, కంతి ముత్తయ్య, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

### ఆగస్టు 6న మండల బంద్ కోరుతూ

# ఆలుబాకలో మానవహారం

వెంకటాపురంనూగూరు ఆగస్టు 2సూర్య మెజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల ఆరవ తేదీన జరిగే బంద్ ను మండల ప్రజలు జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ కోరారు నిరసన కార్యక్రమంలో భాగంగా మొర్రవానిగూడెం, ఆలుబాక, సూరవీడు గ్రామాలలో జరిగిన నిరసన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు ఇసుక లారీల వల్ల అధ్వానంగా తయారైన రోడ్లను వెంటనే నిధులను కేటాయించి కొత్త రోడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు రాష్ట్రీయ రహదారి అయిన వెంకటాపురం చర్ల మధ్యనున్న రాళ్లవాగు బ్రిడ్జి





మరో పిల్లర్ కూడా కూలడానికి సిద్ధంగా ఉందని అన్నారు ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పార్టీ ఆందోళన ఉద్యమాలు కొనసాగిస్తుందని దీనికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి గ్యానం వాసు, వంకా రాములు, కుమ్మరి శీను మండల కమిటీ నాయకులు పండా శీను, కారం వెంకట నరసయ్య, పరిషిగ రాంబాబు, ఇరుప శీను, కొరసా వీర వేణి, సోలం రంగయ్య, గంగిన పోయిన కిష్ట, తోట నాగేశ్వరరావు, పరిషిక కృష్ణ గొంది రమణయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

### కాలువలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు02,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండలం పరిధిలోని స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి 1ఎల్,2ఎల్ కాలువలను మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదే వెంకన్న, ఏఎంసీ డైరెక్టర్ మాచర్ల కుమార్ స్వామి, తిగారం మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఇంద్రారెడ్డి,బిసి సెల్ మండల అధ్యక్షుడు మందపురం అనిల్, మాజీ ఉప సర్పంచ్ యాదగిరి, యూత్ నాయకులు సందీప్, కొండల్ రెడ్డి ,చట్ల మల్లేష్, చంద్రయ్య, కలకోట స్వామి, మార్క రాజు, హరీష్, శ్రీకాంత్, మేకల ప్రవీణ్, గాదె సుధాకర్, దుంపల సురేష్ పలువురు రైతులతో కలిసి కాలువలో పారుతున్న గోదావరి నీటిని శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషి ఫలితంగా వస్తున్న సాగు నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల సమస్యల గురించి తెలుసుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు అన్నారు.

# పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల




కమలాపూర్ ఆగస్టు 02 మేజర్ న్యూస్ సూర్య :- కేంద్ర ప్రభుత్వం శనివారం పీఎం కిసాన్ స్కీం కింద 20 వ విడత నిధులను విడుదల చేసింది. ఉత్తరప్రదేశ్ లోని వారణాసి లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్ర మోడీ అక్కడే పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక, ఇఫ్కో ఈ బజార్ లో పీఎం కిసాన్ సమ్మాన్ లైవ్ కార్యక్రమాన్ని రైతులతో కలిసి భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 9 కోట్ల 70 లక్షల కంటే ఎక్కువ రైతులకు పిఎం కిసాన్ సమ్మాన్ నిధుల ద్వారా అర్హులైన రైతులందరికీ 2000 చొప్పున ప్రధాని నరేంద్ర మోడీ 20500 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా చిన్న సన్నకారు రైతులకు పెట్టుబడికి సాయంగా ఉపయోగపడుతుందన్నారు. నానో డీఏపీ,నానో యూరియాను రైతుల పంటలకు ఉపయోగించి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో ఈ బజార్ సేల్స్ అసిస్టెంట్ ఇనపల్లి అరుణ్, బండి కోటేశ్వర్, సాంబయ్య, మామిడి శెట్టి శేఖర్, గొట్టె రమేష్, జగదీష్ కుమార్, మారం రమేష్, ఇమ్మడి శ్రీనివాస్, సంధ్యాగాల ప్రభాకర్, మెట్టుపల్లి రవి, బండి ఆనందం, రమేష్, సాంబయ్య, ఇమ్మడి శ్రీకాంత్, మల్లయ్య, నిగ్గుల సంపత్, రాంబాబు, కుమ్మరి రవీందర్, సంగెం రాజు, చిలుముల మల్లయ్య, వరికోలు రాజు, కిరణ్, రవి, నదునూరి బాబు, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత..



**కేసముద్రం,ఆగస్టు 2:** కేసముద్రం టాక్సీ యూనియన్ సభ్యులు కోమటిరెడ్డి రామకృష్ణారెడ్డి ఇటీవల మృతిచెందగా కేసముద్రం మండల టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిలుముల మహేష్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు రామకృష్ణారెడ్డి కుటుంబానికి యూనియన్ సభ్యులంతా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు పింగిలి సంతోష్, కోశాధికారి నాగనబోయిన నర్సయ్య, కార్యవర్గ సభ్యులు సిలువేరు గణేష్, సభ్యులు గాడిపెల్లి సంతోష్ ,రావుల అనిల్ పాల్గొన్నారు.

# ముర్రుపాలె బిడ్డకు శ్రేష్టం..

### ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ...



**కేసముద్రం, ఆగస్టు 2:** తేనె వద్దు... తీర్థం వద్దు.. ముర్రుపాలే బిడ్డకు శ్రేష్టం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.విజయ అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 1వ, తేదీ నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం కేసముద్రం స్టేషన్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.విజయ మాట్లాడుతూ.. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని,బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టిస్తే బిడ్డకు జీవితాంతం రక్షణ ఉంటుందని తెలిపారు. ప్రసవించిన వెంటనే, గంటలోపే తల్లులు బిడ్డకు తప్పనిసరిగా పాలు పట్టించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కె. విజయ తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఈ. రాజమణి, ఆయా అరుణ తోపాటు పలువురు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్లు వేస్తే చర్యలు తప్పవు

### గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి



**తరిగొప్పుల ఆగస్టు 2 మేజర్ న్యూస్ సూర్య** అక్రమ వెంచర్లు వేస్తే చర్యలు తప్పవని తరిగొప్పుల గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి అన్నారు సోమవారం రోజున మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ పరిధిలో గల అక్రమ లేఅవుట్లు కొంతమంది వ్యక్తులు అనుమతులు తీసుకోకుండా అక్రమ లేఅవుట్లు చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారని దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని వారు తెలిపారు అనుమతులు లేని హద్దురాలను శనివారం రోజున వారు పరిశీలించి గ్రామపంచాయతీ సిబ్బంది హద్దు రాళ్ళను తొలగించారు గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా ఎవరైనా లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే వారికి ఇంటి నిర్మాణం చేసేటప్పుడు ఇంటి పర్మిషన్ ఇవ్వమని వారు హెచ్చరించారు . ఇట్టి విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించి ప్లాట్లు కొనుగోలు చేసేటప్పుడు ఆ లేఔట్లకు పర్మిషన్లు ఉన్నాయా లేదా అని తెలుసుకొని కొనుగోలు చేయాలని వారు కోరారు .



# తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

**పెద్దవంగర, ఆగస్టు 2, (సూర్య న్యూస్)** తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరమని లయన్స్ క్లబ్ పెద్దవంగర మండల అధ్యక్షుడు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి అన్నారు. శనివారం మండలం లోని ఉప్పరగూడెం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జున చారి మరియు సిడిపిఓ కమలాదేవిల చేతులమీదుగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు, నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున చారి మాట్లాడుతూ మండలంలోని ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్లలో చదువుతున్న పిల్లలకు బాసరలో పూజ చేయించినటువంటి పలకలను అక్షరాభ్యాస కార్యక్రమాన్ని త్వరలో నిర్వహించి ఇవ్వనున్నామని అన్నారు. మండల లో ఉన్నటు వంటి అంగన్వాడి సెంటర్లకు ఎలాంటి సహాయ సహకారాలు అందించాలన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముందుకు వస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ ఈదునూరి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ కోశాధికారి ఎడవల్లి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాపోలు శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




## భావి తరాలకు స్ఫూర్తిదాయకం పింగళి వెంకయ్య.

### -తిరుమల ప్రభాకర్ రెడ్డి.



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 2** జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 1876,ఆగస్టు 2న కృష్ణాజిల్లా భట్లపెనుమర్రు లో జన్మించారు.ఈ క్రమంలో శనివారం పింగళి వెంకయ్య 149వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రముఖులు ఘన నివాళులు అర్పించారు.ఈ నేపథ్యంలో జాతీయ పతాక రూపకర్త, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి కాంగ్రెస్ నాయకులు సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.పింగళి వెంకయ్య తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణం అన్నారు.బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన పేరు గడించారన్నారు. దేశానికి,రాష్ట్రానికి పింగళి వెంకయ్య నిరుపమాన సేవలను స్మరించుకుందామని అన్నారు.

## మెసెంజర్ల సమస్యలు పరిష్కరించాలని

# ఎస్పీడీకి వినతిపత్రం అందజేత

### సమస్యల పరిష్కారానికి ఉన్నతాధి కారుల హామీ..
### మెసెంజర్ల రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి బానోత్ బిక్షపతి...



**కేసముద్రం, ఆగస్టు 2:** తెలంగాణలో విద్యాశాఖ పరిధి సమగ్ర శిక్షా అభియాన్ కింద మండల విద్యా వనరుల కేంద్రంలో పనిచేస్తున్న మెసెంజర్లకు జి. ఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని రాష్ట్ర విద్యా శాకాదికారు లైన స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, అసిస్టెంట్ ఎస్ పి డి లను శనివారం హైదరాబాద్ లోని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం లో కమిషనర్ రాధారెడ్డి, ఎస్ పి డి లను శనివారం కలిసి వినతి పత్రం అందజేసినట్లు రాష్ట్ర మెసెంజర్ల యూనియన్ భాద్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు భిక్షపతి,రాష్ట్ర బాధ్యులు గౌరవ అధ్యక్షులు డి. శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ భిక్షపతి మాట్లాడుతూ.. అన్ని శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మాదిరి వేతనాల పెంపు, మెసెంజర్ల కు జరగలేదని, జి.ఓ.నెంబర్ 60 ప్రకారం వేతనాలు రూ.15600 గా చెల్లిస్తున్నారని, మెసెంజర్ల కు ఇంకా ఆ పెంపు జరగలేదని అన్నారు.ఈ విషయమై రాష్ట్ర ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారని,ప్రభుత్వ అనుమతితో త్వరలో ఉత్తర్వులు ఇప్పించుటకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు బిక్షపతి తెలిపారు.

## బోధనా ప్రణాళికలను రూపొందించుకొని

# పాఠ్య బోధన చేయాలి....

### మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి..



**కేసముద్రం, ఆగస్టు 2:** ఉపాధ్యాయులు ప్రణాళికలు రూపొందించుకొని తదనుగుణంగా పాఠ్య బోధన చేయాలని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. కాంప్లెక్స్ సమావేశాలలో భాగంగా శనివారం తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ నందు సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులకు, కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ నందు భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు.ఆయా కాంప్లెక్స్ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ...కాంప్లెక్స్ సమా వేశాలలో నేర్చు కున్న విషయాలను పాఠశాలలో ఉపయోగించి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకే సమాజంలో చక్కని గుర్తింపు లభిస్తుందని ఎంఈఓ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపు హాజరు పట్ల ఉపాధ్యాయులకు నిర్లక్ష్యం తగదని,ప్రతి ఉపాధ్యాయుడు విధిగా ఎఫ్ ఆర్ ఎస్ యాప్ లో ముఖ గుర్తింపు హాజరు వేయాలని మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నరసయ్య, తాళ్ళపూస పల్లి జడ్పీ హైస్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు దేశ బోయిన వెంకన్న, ఆర్పీలు సునీత, శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ తో పాటు పలువురు ఉపాధ్యాయ, ఉపాధ్యా యినీలు పాల్గొన్నారు.

## ‘వంకతాడు’ కవితా సంకలనంపై తెలుగు ఉపాధ్యాయుల ప్రశంసలు

**డోర్నకల్ ఆగస్టు02: మేజర్ న్యూస్ (సూర్య)**



శుక్రవారం నాడు డోర్నకల్, గార్ల, బయ్యారం తెలుగు కాంప్లెక్స్ సమావేశంలో డా.హరీష్ రచించిన లి’వంకతాడు’లి కవితా సంకలనాన్ని మాతృభాష ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు భాషా ఉపాధ్యాయుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వంకతాడు కవితా సంకలనం గౌడుల జీవితాలను కళ్ళకు కట్టినట్టుగా చిత్రీకరించిందని ప్రశంసించారు. డా. హరీష్ సామాజిక స్పృహతో బహుజనుల జీవితాలను ప్రతిబింబించే రచనలు చేయడంలో దిట్ట అని పేర్కొన్నారు. ఈ కవితా సంకలనం గౌడుల సంస్కృతి, సంప్రదాయాలు,కష్టాలు, సంతోషాలను చాలా వాస్తవికంగా ఆవిష్కరించిందని ఆయన కొనియాడారు. ఇలాంటి రచనలు సమాజానికి చాలా అవసరమని, మాతృభాష ఉపాధ్యాయులుగా తాము వీటిని విద్యార్థులకు పరిచయం చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న ఇతర ఉపాధ్యాయులు వంకతాడు కవితా సంకలనంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కవితల్లోని లోతైన భావాలు, సామాజిక అంశాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని వారు తెలిపారు. డా.హరీష్ రచనలు తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డా. హరీష్ మాట్లాడుతూ, తన రచనలను తెలుగు ఉపాధ్యాయులు అభినందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సమాజంలోని అణగారిన వర్గాల జీవితాలను వెలుగులోకి తీసుకురావడమే తన లక్ష్యమని,వారిందరి మద్దతు తనకెంతో స్ఫూర్తినిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాషోపాధ్యాయులు.పి రాములు శ్రీనివాస్,గంగావత్ భాస్కర్,రామునాయక్, బిచ్చు,కమల అరుణభాయి, రజిని,అవంతి స్నేహలత, తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాశాలలో యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 2.**




బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను, సైబర్ క్రైమ్ మోసాల పట్ల అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజమణి,ఎన్ఎస్ఎస్ పిఓకె సంతోష్, అధ్యాపకులు ఏవిఎన్ రాజు, కుమారస్వామి,స్నేహ, వెంకటలక్ష్మి, రాములు, బిక్షం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ( టీజేయు)

జనగామ జిల్లా,సూర్య ప్రతినిధి ఆగస్టు 02):-



జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ జన్మదినం పురస్కరించుకొని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్. ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ కలెక్టర్ కు శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్, కోశాధికారి నవీన్ చారి,సహాయ కార్యదర్శి అఫ్రోజు, కిషన్, మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## జనసురక్షతో సామాన్యులకు భద్రత




**దేవరుప్పుల ఆగస్టు 02 మేజర్ న్యూస్ (సూర్య):**
జన సురక్ష పథకాల ద్వారా సామాన్య ప్రజలకు భద్రత లభిస్తుందని జిల్లా ఎల్.డి.ఎం మూర్తి అన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జన సురక్ష ప్రత్యేక ప్రచార కార్యక్రమాల్లో భాగంగా శనివారం దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ ప్రజలకు నిర్వహించిన జన సురక్ష అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎల్.డి.ఎం మూర్తి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేసుకోవాలని అర్హులందరూ పథకాల్లో నమోదు చేసుకునేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. మారుతున్న సమాజంలో ప్రతి ఒక్కరికి బీమా అవశ్యకత పెరిగిందన్నారు. బ్యాంక్ సోషల్ సెక్యూరిటీ స్కీమ్ ఇన్ యాక్టివ్ అకౌంట్ కేవైసీ సైబర్ క్రైమ్ పై చర్చించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఉత్తమ్ దేవరుప్పుల యూపీబి మేనేజర్ తరుణ్ బ్యాంకు సిబ్బంది వీడ్స్ కౌన్సిలర్ ప్రశాంత్ రవి వర్మ స్వాతి పాల్గొన్నారు.




## పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను
# వెంటనే చెల్లించాలి

### డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు నెల్లుట్ల భాస్కర్




**కొత్తగూడ,ఆగస్టు 02 (మేజర్ న్యూస్ (సూర్య)**
ఉపాధ్యాయ సంఘాల పోరాట పోరాట కమిటీ (యూ ఎస్ పీసీ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రకటించిన మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా నేడు కొత్తగూడ మండలంలోని వివిధ పాఠశాలల్లో యుఎస్పిసి కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను యూఎస్పీఎస్సి జిల్లా కమిటీ స్టీరింగ్ కమిటీ నాయకులు నెల్లుట్ల.భాస్కర్,ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 5వ తేదీ నాడు జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను చెల్లించాలని, ఐదు డిఏలను తక్షణమే విడుదల చేయాలని, పిఆర్సి నివేదికను తప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిపిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ విష్ణువర్ధన్ రావు ప్రధానోపాధ్యాయులు యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డి రమేష్ డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుంటి. శ్రీనివాస్ డిటిఎఫ్ మండలాధ్యక్షులు చాట్ల. పోట్టయ్య ప్రధాన కార్యదర్శి వాసం .ప్రభాకర్ యుటిఎఫ్ అధ్యక్షులు పి. రామచందర్ , టిపిటిఎఫ్ అధ్యక్షులు ఎం. నరసింహారావు, డి .సుధాకర్, ఎన్ సుమన్, ఎల్ .రమేష్, జుమ్మేలాల్, ఎం. రాజ్ కుమార్ ,ఏ. యాకయ్య, డి సరస్వతి, కే రాధిక, సిహెచ్. బేబి, బి .శ్రీలత, వి .మాధవి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి ఎరువులు అందించి రైతులను ఆదుకోవాలి



**కొత్తగూడ, ఆగస్టు 02 (మేజర్ న్యూస్ (సూర్య)**
కొత్తగూడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు ఈసం రామస్వామి ఆధ్వర్యంలో రైతుల ఎరువుల కొరత విషయమై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల కృష్ణ రావడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజుల కిందట విత్తనాలు వేసుకున్న టువంటి రైతులు ఈరోజు వరకు ఎరువుల కొరకు ఇబ్బందులు పడుతు సొసైటీ చుట్టూ ఎరువుల దుకాణాల చుట్టు పడిగాపులు కాస్తుంటే ప్రజా పాలన ప్రజల పాలన ఎట్లా అవుతుంది రైతును రాజును చేస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం రైతులు పడుతున్న కష్టాలను చూస్తూ కూడా కనీసానికి ఎరువులను సమయానికి అందించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంవిఫలమైందని ఇప్పటికైనా ఆదివాసీను నివసిస్తున్నటువంటి ఈ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి రైతులను ఆదుకో వాల్సిన బాధ్యత ప్రభుత్వాని దేనని ఈ అడవి ప్రాంతంలో వర్షాకాలంలో వర్షం నీరు తో ఒక్క పంటను పండించడానికి రైతులు ఎంతో కష్టపడతారు ఆ ఒక్క పంట కూడా కావలసిన ఎరువులను పంపిణీ చేయకుండా రైతులను ఇబ్బంది పెడితే ఆదివాసి సంక్షేమ పరిషత్ అధ్యక్షతనలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులను కూడగట్టి ధర్నాలు రాస్తారోకోలు రైతు పోరాటాలను రైతులకు ఉన్నటువంటి సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమి స్తామని ఆయన అన్నారు ఇప్పటికైనా తగిన సమ యంలో రైతులకు ఎరువులు అందించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఈ కరీబ్ కాలంలో వ్యవసాయ రంగాన్ని ఆదుకోలేక టువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ఎట్లావుతుందని ఆయన హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మోకాళ్ళ బుచ్చి రాములు, గట్టచంట, బచ్చుల బాలయ్య, ఈసం వెంకన్న, మహేందర్, ఇర్ప రవి, తదితరులు పాల్గొన్నారు

## రేషన్ కార్డులు పంపిణీ చేసిన గ్రామ శాఖ అధ్యక్షులు

**నెల్లికుదురుఆగస్టు2మేజర్ న్యూస్(సూర్య)**



రేషన్ కార్డులను ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుఅందుతుందనిగ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణ అన్నారు. మండలంలోనిరావిరాల గ్రామంలోగ్రామ శాఖ అధ్యక్షులు బందపల్లి కృష్ణ గౌడ్ఆధ్వర్యంలో శనివారంరేషన్ కార్డులను పంపి ణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అనేక సంక్షేమ పథకాలలో భాగంగా ఆహార భద్రతకార్డులు లేని ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డు అందుతుందని అన్నారు.ఈ కార్య క్రమంలో డీలర్ కత్తుల గిరిజ,అక్కర సాగర్,పబ్బ సూర్య ప్రసాద్, కోరు కొప్పుల నరేష్,కత్తులయాకాంతం, మార్క రాజేష్,రేషన్ కార్డు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భూమి ఉన్న ప్రతి రైతుకు భూభారతిలో పట్టా వస్తుంది

## భూభారతి రూపకర్త ఎం.సునీల్



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 2.** సాగు న్యాయ యాత్రలో భాగంగా రైతు కమిషన్ సభ్యులు భూమి సునీల్ సారథ్యంలో 'లీఫ్స్' సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలను చుట్టాలు చెయ్యడమే లక్ష్యంగా రాష్ట్రంలో భూమి ఉన్న ప్రతి రైతుకు భూభారతి చట్టం ద్వారా పట్టాలు వస్తాయని రైతులు ఎవరు అధైర్యపడవద్దని భూ భారతి రూపకర్త ఎం.సునీల్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో భూభారతి చట్టం అవగాహన కార్యక్రమం మండల తాహశీల్దార్ నాగరాజు,వ్యవసాయ శాఖ అధికారి రాంజీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు రాష్ట్ర ఆదర్శ రైతుల సంఘం అధ్యక్షులు లింగయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.అనంతరం సదస్సును ఉద్దేశించి వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు సునీల్ మాట్లాడుతూ భూభారతి చట్టం అమలు చేసేందుకు గత 20 సంవత్సరాల నుండి నిర్విరామంగా కృషి చేస్తున్నామని,గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కాలం నుండి దీనిపై రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన అనతి కాలంలోనే వ్యవసాయ శాఖకు కమిషన్ వేసి రైతుల సాధక బాధలను తీర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు.గతంలో ఇలాంటి కమిషన్లు ఏ ప్రభుత్వాలు వేయలేదని దేశంలో పంజాబ్ రాష్ట్రం తర్వాత మన రాష్ట్రంలోనే రైతు కమిషన్ ఏర్పాటు చెయ్యడం జరిగిందని తెలిపారు.రైతు అనుబంధ శాఖలు, విత్తన మార్కెటింగ్ ఎరువులు వాటిపై అనేక చట్టాలు ఉన్నాయని ఈ చట్టాల వలన రైతులకు లాభం చేకూర్చాలని,ప్రతి రైతుకు భూపట్టాలు సర్వే ఆధారంగా పంపిణీ చేసి అసలైన రైతులకు లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వ లక్ష్యం అన్నారు.రైతులు అడిగిన ప్రశ్నలకు భూ భారతి సునీల్ సమాధానమిచ్చారు.రాష్ట్రంలో 1,25,000 ఎకరాలు భూమిలేని వారికి పట్టాలు పొంది,అక్రమంగా కొంతమంది రైతుబంధు తీసుకుంటున్నారని భూమి ఉన్న రైతులకు పట్టాలు లేవని,ధరణిలో అంత మాయ జరిగిందని అన్నారు.ఇలాంటి వాటికి పరిష్కార మార్గం చూపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కమిషన్ ద్వారా మీకు సేవలందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,ఇల్లేందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,లీఫ్ సంస్థ ప్రతినిధులు,గున్నా రాజేందర్ రెడ్డి,భూదన్ బోర్డు మాజీ చైర్మన్,వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ ఓఎస్డి హరిప్రసాద్,ఏఎంసి చైర్మన్, న్యాయవాదులు అభిలాష్, వాసం ఆనంద్,ప్రవీణ్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు మూల మధుకర్ రెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్,సురం సుధాకర్ రెడ్డి,తిరుమల చంద్రా రెడ్డి,వేల్పుల శ్రీనివాస్,తమ్మిశెట్టి వెంకటపతి,నాయిని శ్రీనివాస్ రెడ్డి,తొట్టి కృష్ణ,రసమళ్ళ నాగేశ్వరావు,కడియాల వెంకటరామయ్య, వ్యవసాయ శాఖ ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.





## డిస్టిక్ కోఆపరేటివ్ ఆఫీసర్ వరంగల్ నీరజచే మొక్కను నాటించిన వన ప్రేమికుడు



**నర్సంపేట ఆగస్టు 2 మేజర్ (న్యూస్ )సూర్య**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ నెక్కొండ కార్యాలయం ఆవరణంలో డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్ వరంగల్ శ్రీమతి నీరజ చే వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వేప మొక్కను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్ నీరజ మాట్లాడుతూ వృక్షాలు భగవంతుని ప్రతిరూపాలు పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటి చెట్లను కాపాడితే అవి మనల్ని రక్షిస్తాయి అన్నారు. నాతో మొక్కను నాటించడం సంతోషంగా ఉందన్నారు. పర్యావరణం పరిరక్షణ కొరకు పాటుపడుతున్న సమ్మయ్య కృషినీ మెచ్చుకొని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ అధ్యక్షులు మారం రాము ఉపాధ్యక్షులు మెండే వెంకన్న సీఈఓ మొడెం సురేష్ స్టాప్ అసిస్టెంట్ పొట్ల పెల్లి సురేష్ రామ కంటి స్వప్న డైరెక్టర్లు తాటిపర్తి నాగేంద్రమ్మ జంగిలి లక్ష్మి కేతిరెడ్డి లక్ష్మి సౌరపు శ్రీనివాసు లావుడియా యాకూబ్ కొయ్యడా వెంకన్న మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏపీఎం తిలక్

**నర్సంపేట ఆగస్టు 2 మేజర్ (న్యూస్) సూర్య**

గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ,రాష్ట్ర సెర్ప్ ప్రాజెక్టు సీఈవో దివ్య దేవరాజన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బదిలీలో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి డాక్టర్ సత్య శారద బదిలీల ప్రక్రియలో భాగంగా చెన్నారావుపేట మండలంలో పనిచేస్తున్న ముక్కెర ఈశ్వర్ ను గీసుకొండకు, మహబూబాబాద్ లో పనిచేస్తున్న తిలక్ కుమార్ ను చెన్నారావుపేటకు బదిలీ చేయడం జరిగింది.

